# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 464 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.13.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ములుగు జిల్లాలో జరగబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్ రాష్ట్ర మంత్రులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర మాస్టర్ ప్లాన్‌పై రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ సమీక్షా సమావేశం. కోయ సంస్కృతి ప్రతిబింబించేలా గద్దెల ఆధునీకరణ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశం.

## హైదరాబాదు నుండి అమరావతికి హైస్పీడ్ రైల్ మార్గం నిర్మించాలని భారతీయ రైల్వేలను కోరిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందని.. అందుకు ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం తయారు చేసిందని.. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా ఒకటిన్నర కిలోమీటరు దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని తెలిపిన రేవంత్ రెడ్డి.

## రాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. అనంతరం రాధాకృష్ణన్ గారికి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## మణిపూర్ పర్యటనకు ప్రధాని మోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

రేపు మణిపూర్‌లో పర్యటించనున్న మోదీ 2023 హింస తర్వాత తొలిసారి మణిపూర్‌కు మోదీ మణిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం మణిపూర్ బహిరంగ సభలో ప్రసంగించనున్న ప్రధాని మోదీ చురాచాంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల విలువైన.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోదీ

## రాష్ట్ర ముఖ్యమంత్రి వసతి గృహాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి.

టి ఎస్ ఎస్ ఏ ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,

ఎస్టీ బీసీ ఎస్సీ సంక్షేమ వసతి గృహాల బిల్లులను వెంటనే విడుదల చేయాలి .

ఔట్సోర్స్ కాంటాక్ట్ ఉద్యోగుల జీతాల్ని వెంటనే విడుదల చేయాలి .

ఔట్ సోర్స్ కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం టౌన్// తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ ,బీసీ ,ఎస్సీ ,సంక్షేమ వసతి గృహాల్లో, గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్సోర్స్ ,కాంటాక్ట్ ,ఉద్యోగులకు కు వెంటనే జీతాలు విడుదల చేయాలి తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ .

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమం గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం లేదన్నారు సంక్షేమ శాఖకు బడ్జెట్ను వెంటనే విడుదల చేయాలి ,వసతి గృహాలను కాపాడాలి ,లేనిపక్షంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తుంది. . వసతి గృహాల్లో మరియు గురుకులాల్లో,పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి: టి.ఎస్.ఎస్.ఎ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో,గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులు నెలల తరబడి జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఈ ఉద్యోగుల భవిష్యత్తు భద్రతను దృష్టిలో ఉంచుకొని వారి క్రమబద్ధీకరణ (Regularization) ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో అహర్నిశలు పనిచేస్తున్న ఈ ఉద్యోగుల సేవలకు ప్రభుత్వం సముచిత గుర్తింపు ఇవ్వాలని, వారి జీతాలను పెంచి శాశ్వత భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంలో వెంటనే జోక్యం చేసుకొని, సంబంధిత శాఖలకు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించాలన్నారు.ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఔట్సోర్స్ కాంటాక్ట్ ఉద్యోగులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పరీక్షల సన్నద్ధతలో ఉండండి. త్వరలోనే జాబ్ జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు మంత్రి పొన్నం కీలక సూచన

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్**




సెప్టెంబర్ 12 సిద్దిపేట నిరుద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక సూచన చేశారు. నిరుద్యోగులు ఆందోళన చెందొద్దని.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ వస్తుందని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాల ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేస్తామని.. నిరుద్యోగులంతా పరీక్షల సన్నద్ధతలో ఉ ండాలని సూచించారు. శుక్రవారం (సెప్టెంబర్ 12) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును సందర్శించిన మంత్రి పొన్నం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ పోరాటానికి మూలమైన నీళ్లు, నిధులు, నియామకాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలు వివాదాస్పదమై పెండింగ్?లో ఉన్నప్పటికీ వాటినన్నింటిని పరిష్కరించి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే దాదాపు 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ విషయంలో కొన్ని లోపాలున్నాయనే కారణంతో కోర్టు ఒక తీర్పు ఇచ్చిందని.. కోర్టు నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలన్నారు. కానీ కోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్, బీజేపీ మొత్తం పరీక్షనే రద్దు చేయాలని కోరుతూ రాక్షానందం పొందుతున్నారని.. ఇది దురదృష్టకరమన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి, వారికి అండగా ఉండి బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే మంచిదని సూచించారు. ఎక్కడైనా న్యాయపరమైన చిక్కులు ఉంటే వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు.

## రేపటి వరకు లాసెట్ రిజిస్ట్రేషన్

అమరావతి : లాసెట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 14వ తేది వరకు ఉన్నత విద్యామండలి పొడిగించింది. విద్యార్థుల కోరిక మేరకు పొడిగించామని ఉన్నత విద్యామండలి కార్యదర్శి టివి కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 14వ తేది వరకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లించే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. 15వ తేదీ వరకు సర్టిఫికేట్ల పరిశీలన, 17వ తేది ఆప్షన్ల ఎంపిక ఉంటుందని తెలిపారు. 18వ తేదిన ఆప్షన్లు మార్చుకునే అవకాశం ఉ ంటుందని పేర్కొన్నారు. 20వ తేదీన సీట్లు కేటాయిస్తామని తెలిపారు. 22 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, అభ్యర్థులు 24వ తేది వరకు కళాశాలల్లో రిపోర్టు చేయాలని వెల్లడించారు.

## తిరుమల తిరుమలలో అన్నప్రసాదం స్వీకరించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.




**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

శ్రీవారి దర్శనం చేసుకున్న అనంతరం అన్నప్రసాద భవన సముదాయానికి వెళ్లి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన నిర్మలా సీతారామన్. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాదం స్వీకరణ.










# 16 నుంచి నీట్ స్టేట్ కోటా కౌన్సెలింగ్ ప్రారంభం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

15న మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్న కాళోజీ హెల్త్ వర్సిటీ హైదరాబాద్: నీట్ స్టేట్ కోటా కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల16 నుంచి ప్రారంభం కానుంది. ఇటీవలే స్థానికతకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం, సుప్రీం సూచనల మేరకు నాలుగు కేటగిరీల ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల విద్యార్థుల స్థానికతకు సంబంధించి మినహాయింపులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో స్టేట్ కోటా కౌన్సెలింగ్ కు మార్గం సుగమం అయింది. దీంతో కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ స్పీడ్ పెంచింది. ఈ నెల15న నీట్ స్టేట్ కోటా మెరిట్ లిస్ట్ ను వర్సిటీ విడుదల చేయనుంది. ఆ తరువాత 16న మొదటి విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ నెలాఖరుకు మొత్తం మూడు విడతల కౌన్సెలింగ్ తో పాటు, స్ట్రే వెకెన్సీ కూడా పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. వచ్చే నెల నుంచి వైద్య విద్య తరగతులు ప్రారంభించనున్నారు.

# హైదరాబాద్ మాదాపూర్‌లో ఏవీ టెక్నాలజీస్ పేరుతో భారీ మోసం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో రూ.1,000 కోట్లు వసూలు చేసిన ఏవీ టెక్నాలజీస్. గడ్డం వెంకట్రావు, గడ్డం వేణుగోపాల్‌లు కలిసి డబ్బులు వసూలు. తమ ద్వారా పెట్టిన పెట్టుబడులకు 6% చొప్పున వడ్డీ ఇస్తామంటూ మోసం. రెండు రాష్ట్రాల నుంచి 4,500 మంది డబ్బులు వసూలు చేసిన ఏవీ టెక్నాలజీస్.

# ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లా కలెక్టర్ల సదస్సు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

రాష్ట్ర సచివాలయంలో జరగనున్న జిల్లా కలెక్టర్ల సదస్సు. కూటమి అధికారంలోకి వచ్చాక నాలుగోసారి నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సు. తాజాగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

# తిరుమలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలి.



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

తప్పులుంటే చెప్పండి, సరిదిద్దుకుంటాం, అసత్య ప్రచారాలు వద్దు.తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకునేలా నిర్ణయం తీసుకుంటాం : టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

# వణికిస్తున్న అతిసార

విజయవాడ : విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో అతిసార అదుపులోకి రాకపోగా మరింత విజృంభిస్తోంది. శుక్రవారం రాత్రి ఓ యువకుడు వాంతులు, విరోచనాలతో మరణించాడు. అతిసార కేసులు మొత్తం 194కి పెరిగాయి. వీరిలో 106 మంది విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రి, న్యూ ఆర్ఆర్ పేటలోని కేర్ అండ్ షేర్ విఎంసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో చికిత్స పొందుతున్నారు. 88 మంది ఇప్పటికే చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. గురువారం రాత్రికి 122 కేసులు ఉండగా, కొత్తగా 72 కేసులు నమోదయ్యాయి. న్యూ ఆర్ఆర్‌పేట మసీదు సమీపంలో నివాసం ఉంటున్న జి.నరసింహ (37) అనే వ్యక్తి అతిసారతో మృతి చెందారు. ఆయన రెండు రోజుల క్రితం నుంచి వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు సిపిఆర్ నిర్వహించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నరసింహకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బ్యానర్లు, కటౌట్లు నిర్మాణ పనులు చేసుకుంటూ ఆయన జీవనం సాగిస్తున్నాడని బంధువులు తెలిపారు.

# నేడు ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

ఉ.10 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం కార్యక్రమానికి హాజరుకానున్న ప్రధాని మోదీ.. చంద్రబాబు, పవన్, ఎన్డీఏ భాగస్వామ్యపక్ష నేతలు

# ఫేక్ పార్టీలు, ఫేక్ మనుషులు, చేసే విష ప్రచారం నమ్మకండి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం ముందు జాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసింది. ఓ ఇప్పటివరకు 6.41 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేసాం, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉంది. సెప్టెంబర్ 22 నాటికి మరో 55,115 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వస్తున్నాయి. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# అనంతపురం తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత.




**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

పెద్దారెడ్డికి మున్సిపల్ అధికారులు మరోసారి నోటీసులు. ఇంటివద్ద సర్వే చేస్తామని పెద్దారెడ్డికి నోటీసులిచ్చిన అధికారులు. తాడిపత్రి బయల్దేరిన కేతిరెడ్డి పెద్దారెడ్డి. పుట్లూరు దగ్గర పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు.

# ఉత్తరాఖండ్లకు రూ.1200 కోట్ల ఆర్థిక సాయం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

భారీ వర్షాలు,వరదలతో అతలాకుతలమైన ఉత్తరాఖండ్కు ప్రధాని మోదీ రూ.1200కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇవాళ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేసిన ఆయన..మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. అంతకుముందు పంజాబ్, హిమాచలప్రదేశ్లకు కూడా ఆర్థిక సాయం అందించారు.

# రోడ్డు కోసం గర్జించిన ఆదివాసీ గిరిజనులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అల్లూరి జిల్లాలోని రమణయ్యపేట నుండి జడ్డంగి అన్నవరం వరకు చెరువును తలపించేలా అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మించాలంటూ ఆదివాసి జేఏసీ, ప్రజా సంఘాలు ప్రజాప్రతినిధులు సంఘాలు తలపెట్టిన రహదారిపై రాస్తారోకో, వంట వార్పు కార్యక్రమాల్లో పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ రహదారిని నిర్మించే వరకు పోరాటం విరమించమని హెచ్చరించారు. రాత్రి వరకు కూడా ఆందోళన కొనసాగింది. దీంతో అధికారులు దిగివచ్చి సమస్య పరిష్కారానికి సమయం కావాలని కోరారు.

# తాము పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలు మీ స్పందన తెలియజేయండంటూ బీఆర్ఎస్ కు స్పీకర్ లేఖ

**ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక మలుపు**
**తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్‌లోనే ఉన్నామని ఎమ్మెల్యేల వెల్లడి**
**అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామన్న శాసనసభ్యులు**
**మూడు రోజుల్లోగా స్పందించాలని బీఆర్ఎస్‌కు స్పీకర్ లేఖ**
**10 మంది ఎమ్మెల్యేల వివరణపై బీఆర్ఎస్ అభిప్రాయం కోరిన స్పీకర్**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**



తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీని కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

వివరాల్లోకి వెళితే, కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖితపూర్వకంగా వివరణ సమర్పించారు. ఆ వివరణలో తాము బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల నుంచి ఈ అనూహ్యమైన వివరణ రావడంతో, స్పీకర్ కార్యాలయం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. వారు చెప్పిన విషయాలపై బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి లేఖ రాస్తూ, ఎమ్మెల్యేల వివరణపై మీ స్పందన ఏమిటో మూడు రోజుల్లోగా తెలియజేయాలని కోరింది. దీంతో ఇప్పుడు బంతి బీఆర్ఎస్ కోర్టులోకి చేరింది. స్పీకర్ లేఖపై ఆ పార్టీ ఏ విధంగా స్పందించనుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# దానం, కడియం మినహా అంతా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే !

**హైదర్ బాద్ నివాస్ న్యూస్**




సెప్టెంబర్ 12 పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో ఎనిమిది మంది తాము భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నామని .. పార్టీ మారలేదని స్పీకర్ కు సమాధానం ఇచ్చారు. ఆ సమాధానాలను స్పీకర్ కార్యాలయం బీఆర్ఎస్ పార్టీకి పంపింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం తమకు మరింత సమయం కావాలని అడిగారు. వీరిద్దరూ తాము ఉపఎన్నికలకు అయినా సిద్ధం కానీ బీఆర్ఎస్ లో ఉన్నట్లుగా చెప్పుకోవడానికి సిద్ధపడటం లేదు. దానం నాగేందర్ కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేయగా..కడియం శ్రీహరి కుమార్తె ఎంపీగా కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. గత ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వీరందరితో సమావేశం అయ్యారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణులు సూచనలు అన్నింటిపై చర్చించారు. చివరికి వారంతా.. టెక్నికల్ అంశాలనే నమ్ముకోవాలని డిసైడయ్యారు. అందులో భాగంగా.. తాము పార్టీ మారలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సమాధానం ఇచ్చారు. సీఎం ను కలవడం అంటే పార్టీ మారినట్లుగా కాదని అంటున్నారు. ఇప్పుడు వారు పార్టీ మారినట్లుగా బీఆర్ఎస్ ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. చట్టం ప్రకారం స్వచ్ఛందంగా పార్టీకి రాజీనామా చేసినా.. విప్ ధిక్కరించినా అనర్హతా వేటు పడుతుంది. టెక్నికల్ టెర్మ్స్ ప్రకారం వారెవరూ పార్టీ మారలేదు. దానం నాగేందర్ మాత్రం కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు కాబట్టి ఆయన పార్టీ మారినట్లుగా ఆధారాలు ఉంటాయి. కడియం కూడా తాను పార్టీ మారలేదని చెప్పుకోవడానికి అవకాశం ఉంది. కానీ దానికి ఆయన సిద్ధంగా లేరు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే.. ఈ ఎనిమిది మందిపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హతా పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడం ఖాయం. మరి ఇద్దరి సంగతిని ఏం చేస్తారో ?

# ఛత్తీస్ ఘడ్ లో భారీ ఎన్ కౌంటర్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**



ఛత్తీస్‌గఢ్‌లోని గరియా బంద్ ప్రాంతంలో గురు వారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఇప్పటి వరకు పది మంది మృతి చెందినట్లు సమాచారం. ఇందులో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలి యాస్ మోండం బాలకృష్ణ సైతం ఉన్నట్లు సమాచారం. రాయ్‌పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు గరియాబంద్‌లో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయ ని.. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొందరు మావోయిస్టులు చనిపోయి ఉండవచ్చని ఐజీ పేర్కొన్నారు.

మందు పాతర పేలి పోలీసులకు గాయాలు

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలోని పల్లి-బార్సూర్ రోడ్డు ప్రాంతంలో ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు.ఈ క్రమంలో తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. దంతేవాడ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) గౌరవ్ రాయ్ మాట్లాడుతూ..

మందుపాతరలను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ సమయంలో పేలుడు జరిగిందని పేర్కొన్నారు. ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని.. ఇందులో ఒకరు ఇన్‌స్పెక్టర్ అని పేర్కొన్నారు. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజబుల్ స్క్వాడ్ టీమ్ జవాన్ గాయపడ్డట్లు చెప్పారు. గాయపడిన ఇద్దరు దంతేవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని.. మెరుగైన వైద్య సంరక్షణ కోసం రాయ్‌పూర్‌కు హెలికాప్టర్ ద్వారా తరలించనున్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది సీఆర్పీఎఫ్ 195 బెటాలి యన్‌కు చెందినవారని చెప్పారు.

# టమోటా ధర పతనం

కర్నూలు ప్రతినిధి : టమోటా రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.25 నుంచి రూ.30 వరకూ ధర ఉండగా రైతుకు రూ.6 మాత్రమే లభిస్తోంది. దీంతో, వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల్లో రైతులు అధికంగా టమోటా సాగు చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి టమోటా మార్కెట్ తర్వాత కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్‌లోనే టమోటా క్రయవిక్రయాలు అత్యధికంగా సాగుతున్నాయి. పత్తికొండ నుండి తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రలోని పలు ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. ఎకరా విస్తీర్ణంలో టమోటా సాగుకు రూ.50 వేల వరకూ ఖర్చవుతోంది. ఒక ఎకరాలో ఏడు కోతల వరకూ పంట వస్తుంది. బాగా పంట పడితే కోతకు వెయ్యి కిలోల వరకూ దిగుబడి వస్తుంది. ఏడు కోతలకు కలిపి ఏడు వేల కిలోల వరకూ దిగుబడి వచ్చినా కిలో రూ.6 లెక్కన రైతుకు రూ.42 వేలు మాత్రమే దక్కుతుంది. ప్రస్తుత ధరను బట్టి రూ.8 వేల వరకూ నష్టం వస్తోంది. కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో బహిరంగ మార్కెట్లో కిలో రూ.20 వరకూ ధర ఉంది. ఇతర జిల్లాల్లో రూ.25 నుంచి రూ.30 వరకూ అమ్ముతున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో శుక్రవారం గ్రేడ్-1 టమాటాకు గరిష్ట ధర రూ.210, కనిష్ట ధర రూ.170 వరకూ పలికింది. గ్రేడ్-2 టమాటాకు గరిష్ట ధర రూ.160, కనిష్ట ధర వంద రూపాయలు లభించింది. పత్తికొండ మార్కెట్లో నలుగురు వ్యాపారులు ఉన్నారు. వీరు సిండికేటై ధర తగ్గించేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మంథనిలో వైద్య విద్య రంగానికి సంపూర్ణ కృషి: మంత్రి శ్రీధర్ బాబు!



**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల తరహాలో విద్యావకాశాలు కల్పించే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ పని చేస్తోందని ఆ సంస్థ సీఈవో, సినీ నటి మంచు లక్ష్మి అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఎంపీపీఎస్ బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను ప్రారంభోత్స వంలో ఆమె పాల్గొన్నారు. డిజిటల్ తరగతులను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన విద్య అందిం చాలని స్వచ్ఛంద సంస్థ టచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న సినీనటి మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్య వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసు కుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలోని 6 ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సినీనటి మంచు లక్ష్మికి ధన్యవాదా లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... ఉత్తమ, ఉన్నత విద్యకు సాంకేతిక అవగాహన దోహదపడుతుందని అన్నారు. డిజిటల్ తరగతుల్లో వీడియో, ఆడియోల ద్వారా పాఠ్యాంశాల బోధన సులువవుతుందని, అదే సమయంలో విద్యార్థుల్లో ఆసక్తి కూడా పెరుగుతుంద న్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, మౌలిక వసతులతో పాటు తరగతి గదికి అవసరమైన నియామకాలు, అనువైన పరిస్థితులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# నా కొడుకే అసలైన వారసుడు షర్మిల



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

'వైసీపీ సైతాన్ సైన్యం ఎంత అరిచి గోలపెట్టినా నా కొడుకే వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడు. ఎంత మంది మొత్తుకున్నా దీన్ని మార్చలేరు' అని పీసీసీ చీఫ్ షర్మిల స్పష్టం చేశారు. 'నా కొడుకు ఇంకా రాజకీయాల్లో అడుగే పెట్టలేదు. అప్పుడే వైసీపీ ఇంతలా స్పందిస్తుంటే ఇది భయమా? బెదురా అనేది వాళ్లకే తెలియాలి. రాజారెడ్డి అని నా కొడుకుకు వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా నామకరణం చేశారు' అని వ్యాఖ్యానించారు.

## ఉప్పాడకు తప్పని కోత..

కాకినాడ ప్రతినిధి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ వద్ద తీర ప్రాంతం అలల తాకిడికి అల్లాడుతోంది. ప్రధానంగా కాకినాడ నుంచి ఉప్పాడ రోడ్డు మార్గం అలల ఉధతికి ధ్వంసం అవుతోంది. రోడ్డుకి రక్షణగా వేసిన పెద్ద పెద్ద బండ రాళ్లు సైతం అలల దాడికి సముద్రంలో కలుస్తున్న పరిస్థితి నెలకొంది. నివాస గృహాల సంగతి చెప్పనక్కర్లేదు. కొన్నేళ్లుగా వందల ఇళ్లు సముద్రంలో కలిసిపోయాయి. రెండు రోజులుగా ఏర్పడిన అల్పపీడనం కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. తీరం అంతా గందరగోళంగా కనిపస్తోంది. బీచ్ రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో తీర ప్రాంత రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. 14.5 కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణానికి రూ.323 కోట్లతో అభివద్ధికి ప్రయత్నాలు సాగిస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం రాధాకృష్ణన్ అనే నేను





**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

భారతదేశ 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ రాష్ట్రపతి భవన్లో ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పలువురు కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఐదెకరాలలోపు భూములున్న రైతులకు శుభవార్త




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 12 తెలంగాణలో సాదా బైనామా భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సాదా బైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణ కోసం తెలంగాణ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు (జీఓ ఎంఎస్ నెంబర్ 106) బుధవారం జారీ చేసింది. సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించిన విషయం తెలిసిందే. 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదెకరాల లోపు వ్యవసాయ భూముల సాదా బైనామాలను క్రమబద్ధీకరించేందుకు ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానించింది. ఐదు ఎకరాల వరకు ఎలాంటి ఫీజులు లేకుండా, అంతకు మించి ఉన్న భూములకు ఫీజులు వసూలు చేయనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. ఆర్వోఆర్ 2020 చట్టంలో క్రమబద్ధీకరణ సెక్షన్లు లేకపోవడం న్యాయపరంగా వివాదానికి దారితీసింది. దీంతో 9,65,000 సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. దీని పై ఉన్న స్టే ను గత నెలలో హైకోర్టు స్టే ఎత్తి వేయడంతో దరఖాస్తుల పరిష్కారానికి మార్గం లభించింది. ఆర్వోఆర్ 2020 స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చింది. ఈ చట్టం ప్రకారం క్రమబద్ధీకరించేందుకు వీలుగా ఆర్డీఓలకు బాధ్యతలు అప్పగించారు. ఈ విషయాన్ని హైకోర్టుకు రెవెన్యూ శాఖ తెలియచేయడంతో మార్గం సుగమం అయ్యింది. తెలంగాణ భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) యాక్ట్ 2025 ప్రకారం 2020 అక్టోబర్ 10 నుంచి 2020 నవంబర్ 10 వరకు అందిన సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేయనున్నారు.

# యూరియా కొరత పాలకుల సృష్టి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో యూరియా కొరత వల్ల రైతాంగం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సేద్యానికి యూరియా కీలకంగా మారింది. పైరు ఎదుగుదలకు యూరియా తప్పనిసరిగా వేయాలి. రెండు రాష్ట్రాల్లో ఖరీఫ్ సేద్యం చివరి దశకు వచ్చింది ప్రారంభంలోనే పొలంపై యూరియా చల్లాలి. రైతులు ప్రాథమిక పరపతి సంఘాలకు, ఎరువుల షాపులకు వెల్తే యూరియా లేదనే మాట వస్తున్నది. దాంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సకాలంలో యూరియా చల్లకపోతే దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. యూరియా కోసం తెలంగాణ రైతాంగం రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్)వద్ద, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడుతున్నారు. పనులు మానుకుని వర్షానికి, ఎండలకు తట్టుకుని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. గంటల తరబడి నిలబడ లేక వరుసలో చెప్పులుపెట్టి సేద తీరుతున్నారు. తెలంగాణ కోటి 32 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనాగా ఉంది. అందులో 62.46 లక్షల ఎకరాల్లో వరి సేద్యం చేస్తున్నారు. 48.93 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కంది 6.69 లక్షల, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల్లో రైతు సేద్యం ఉంది.

ఈ ఖరీఫ్ సేద్యానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర 9.8 లక్షల యూరియా కేటాయించింది. 2025 ఆగస్టు నాటికి కేంద్రం నుంచి 8.32 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 5.12 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. కేంద్రం నుంచి ఏప్రిల్ 1.70 లక్షల టన్నులు, మే 1.60 లక్షలు, జూన్‌లో 1.70 లక్షలు, జులైలో 1.60 లక్షలు, ఆగస్టులో 1.70 లక్షల టన్నులు మాత్రమే వచ్చింది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండి రాష్ట్రానికి అత్యధిక శాతం యూరియా రావాల్సి ఉంది. సాంకేతిక కారణాలు, రిపేర్లతో మూడు సార్లు షట్‌డౌన్ అయింది. దీంతో ఆగస్టు వరకు 1.69 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 1.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా అయ్యింది. రామగుండం ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయక పోవటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. రెండు ప్రభుత్వాలు ఫ్యాక్టరీని పట్టించుకోలేదు. యూరియా కొరత తీవ్రమైన తర్వాత మాత్రమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

తెలంగాణలో ఎక్కువగా దొడ్డ యూరియాను రైతులు వినియోగిస్తారు. దొడ్డు యూరియాను ఎప్పుడూ అధికారులు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. నేడు పిఎసి ఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు) లకే కాకుండా ఇతర సంస్థలకు కూడా కేటాయిస్తున్నారు. జిల్లాలకు వచ్చే యూరియాలో 60% పిఎసి ఎస్‌లకు, 40% ఆయా కంపెనీల ఏజన్సీలు కలిగిన ప్రైవేట్ సంస్థలకూ కేటాయిస్తున్నారు. ఫలితంగా పిఎసిఎస్ లకు రావాల్సిన యూరియా తగ్గి రైతులకు సరిపోను యూరియా లభించటం లేదు. అగ్రి రైతు సేవా కేంద్రం, ఎన్‌డిసిఎం ఎస్ (డిస్ట్రిక్ కస్టమర్ మేనేజ్ మెంట్ సిస్టమ్) ఫార్మర్ (ప్రొక్యూర్‌మెంట్ ఆర్గనైజేషన్‌లలో యూరియా కొనుగోలుతోపాటు ఇతర పురుగు మందులను లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఇది రైతుకు అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రతి సారి కంటెయినర్ రాగానే ఒక్కో షాపు నుంచి 15 నుంచి 20 వేలు తీసుకుని వారికే అధికారులు కేటాయిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2025 ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 8.21 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. 6.22 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయించింది. గత సంవత్సరం కన్నా 10,138 టన్నుల తక్కువ. 2024 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 4,69,297 టన్నులు సరఫరా కాగా, ఈ సంవత్సరం 3,72,246 టన్నుల మాత్రమే కేంద్రం నుండి సరఫరా జరిగింది. తగ్గింపు 96 వేల టన్నులకు పైగా ఉంది. ఆగస్టుకి లక్షా 30 వేల టన్నుల యూరియా



కేంద్రం సరఫరా చేయాల్సి ఉండగా, అందింది 49,485 టన్నులు మాత్రమే. తాజా 53 వేల మెట్రిక్ టన్నులు అదనంగా కేటాయించినట్లు కూటమి ప్రభుత్వ చెప్పటం దాని వంచనకు నిదర్శనం. ఆగస్టు నెల కోటాలో ఇంకా కేంద్రం నుంచి 81 వేల టన్నులు రావాల్సిన దానిలో 53 వేల టన్నులు కేంద్రం విడుదల చేసినా ఇంకా 28 వేల టన్నులు కేంద్రం నుంచి రావాల్సి ఉంది. దీన్ని గమనిస్తే అదనంగా కేంద్రం యూరియా కేటాయింపు ఎక్కడ. 53 వేల కేటాయింపుల్లో కూడా కాకినాడ పోర్టు నుండి 17,293 టన్నులు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే కేంద్రం జిఒ విడుదల చేసింది.

మిగతా యూరియా విషయం కేంద్రం ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా యూరియా కోత 10% ఉండగా, రాష్ట్రంలో 25%గా ఉంది. ఈ వాస్తవాన్ని కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మరుగుపరుస్తున్నది. సెప్టెంబర్ 9 నాటికి 22 జిల్లాల్లో యూరియా కొరత ఏర్పడింది. ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండి కూడా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను కేంద్రంనుంచి తెచ్చుకోలేకపోవటం చంద్రబాబు కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం. దేశపాలకులు అధికారం చేపట్టి 78 సంవత్సరాలైనా వ్యవసాయ అవసరాలకు సరిపోను యూరియా ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. దేశంలో 32 యూనిట్లలో యూరియా ఉత్పత్తి జరుగుతున్నది. 2023- 24లో 283 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇది దేశ అవసరాలకు సరిపోక లక్షల టన్నుల యూరియా దిగుమతి చేసుకుంటున్నాము. 2021 -22లో 6.52 మిలియన్ డాలర్ల విలువైన 10.16 మిలియన్ టన్నుల యూరియా దిగుమతి అయ్యింది. 2022- 23లో 10 మిలియన్ టన్నులు, 2023 -24లో 7 మిలియన్ టన్నుల యూరియా మోడీ ప్రభుత్వం దిగుమతి చేసుకుంది.

ప్రధానంగా చైనా, సౌదీ అరేబియా, ఒమన్, ఈజిప్టు, ఉక్రెయిన్, ఖతార్ నుండి దిగుమతి జరుగుతున్నది. యూరియా సబ్సిడీని తగ్గించుకునేందుకు మోడీ ప్రభుత్వం యూరియాను 10% తగ్గుదలను సృష్టించింది. ఈ సంవత్సరం చైనా నుండి యూరియా దిగుమతి జరగలేదు. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం ఆగస్టు 1,2025 నాటికి దేశంలో 37.19లక్షల టన్నుల యూరియా నిల్వఉంది. గత సంవత్సరం కన్నా 49.24 లక్షల టన్నులు తక్కువ. ఉత్పత్తి, నిల్వతగ్గటంతో రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కేటాయింపుల్లో మోడీ ప్రభుత్వం తగ్గింపులు చేస్తున్నది. దాని ఫలితమే తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరత. యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమని రైతాంగం గ్రహించి, రైతులకు కావాల్సిన యూరియా తక్షణమే సప్లయ్ చేయాలని, కొత్త యూరియా యూనిట్లను నెలకొల్పి యూరియా ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని, ప్రైవేట్ సంస్థలకు యూరియా కేటాయింపులు చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యమ బాటపట్టాలి.

# తెలంగాణలో ఇక సులభంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12**

హైదరాబాద్ కుల ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందేలా 'మీ సేవ' నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు(ప్రత్యేక కేసులు మినహా) ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు. గతంలో ప్రతి దరఖాస్తుకు కొత్తగా తహసీల్దార్ ఆమోదం పొందాల్సిన అవసరం ఉండేది. దీనివల్ల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం ఏర్పడుతుండడంతో.. ఈ సమస్యను నివారించడానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో.. మీ సేవ విభాగం దీనిపై దృష్టిపెట్టింది. సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తహసీల్దార్‌లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన అనంతరం తాజా మార్పులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ మార్పును 15 రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 17,571 మంది ఈ సేవను విజయవంతంగా పొందారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేస్తుంటారు. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో.. గతంలో ఆమోదించిన అధికారి వివరాలు, తిరిగి జారీ తేదీ ఉంటాయి. ప్రత్యేక కేసుల్లో(ఉదాహరణకు హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ-సీ కిందకు వస్తే.. జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం) దరఖాస్తును గత ప్రక్రియ ప్రకారం ఆమోదం కోసం పంపిస్తారు.

సేవను ఎలా పొందాలంటే పాత సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే మీ సేవ కౌంటర్‌లో ఆ నంబర్‌ను అందించడం ద్వారా కొత్త ప్రింటవుట్ పొందవచ్చులినంబర్ తెలియకపోతే మీ సేవ సిబ్బంది మీ జిల్లా, మండలం, గ్రామం, ఉప-కులం, పేరు ఆధారంగా శోధిస్తారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చని మీ సేవ కమిషనర్ రవికిరణ్ తెలిపారు.

# పేదల జీవితాలు సుఖంగా ఉండేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తాం ఎమ్మెల్యే జారె




అశ్వరావుపేట నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12 అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణఈ రోజు చంద్రుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అలాగే షాదీ ముబారక్ %-% కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అర్హులైన ప్రతి కుటుంబానికి సహాయం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదల జీవితాలు సుఖంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం(ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం) ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత కవితను ఘనంగా సత్కరించిన హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి నాయకులు

కల్వకుంట్ల కవిత కామెంట్స్

సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోంది

రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోంది

అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం : కల్వకుంట్ల కవిత

కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ... సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారు

ప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోంది.

సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం... అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేస్తున్నాం.. ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం

సింగరేణిలో జరుగుతోన్న అవినీతికి వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం

త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమాగా చెప్తున్న

హెచ్ఎంఎస్ లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు.. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను

టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు

గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు... నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు

అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది

సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది

హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి

కార్మిక చట్టాలన్నీ అమలయ్యేలా మనం పోరాటం చేద్దాం

గతంలో కేసీఆర్ గారు చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారు... సంఘం గౌరవ అధ్యక్షురాలిగా నేను కార్మికుల సమస్యలపై స్టడీ చేసి కేసీఆర్ గారితో మాట్లాడి వాటిని పరిష్కరించాను

కేసీఆర్ గారు ఇప్పుడు అధికారంలో లేరు.. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి

ప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లో ఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారు

టీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను.. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారు

కార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదు

సింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

దీని మీద టీజీబీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు?

నిన్నటి దాకా ఉన్న సంఘంపైనే విమర్శలు ఏంటనీ కొందరు అనవచ్చు.. కానీ




అక్కడ జరిగిన పరిస్థితులపై కచ్చితంగా మాట్లాడాల్సిన అవసరముంది

కేసీఆర్ గారు సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారు.. వారి మార్గంలోనే హెచ్ఎంఎస్ కూడా పనిచేస్తుంది

కాంగ్రెస్ ప్రభుత్వానికి వారి తీరుకు వ్యతిరేకంగా కొట్లాడుదాం

సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తగ్గించేందుకు కొత్త కొర్రీలు పెడుతున్నారు

పదో తరగతి పాస్ కాలేదంటూ 470 అప్లికేషన్స్ ఆపేశారు.. చదువుతో సంబంధం లేకుండా వారసత్వ ఉద్యోగాలను నియమించాలి

రాష్ట్రంలో ఉన్న మైన్స్, మినరల్స్ ను వినియోగించుకొని ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించాలి

సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారు

లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టి నష్టాల్లోకి నెట్టేస్తోంది.. ఇలా చేస్తే సంస్థ భవిష్యత్ ఏం కావాలి?

గతంలో సింగరేణి కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచుకోలేకపోయాం.. దానికి పరిష్కారంతో పాటు మెడికల్ బోర్డు తెచ్చుకునేందుకు పోరాటం చేద్దాం

సింగరేణి లో పనిచేయటమంటేనే ఎంతో రిస్క్ తో కూడుకున్నది ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు

సంస్థలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ విధానం కొనసాగాలి

కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు

గతంలో నేను వారికి మినిమమ్ వేజేస్ వచ్చేలా కృషి చేశాను

సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమే

మహిళ కార్మికుల సంక్షేమం, వారి వసతుల కోసం కూడా పోరాటం చేద్దాం

హెచ్ఎంఎస్ లో సభ్యత్వాలు పెంచాలి. ట్రైనింగ్ ప్రొగ్రామ్స్ కూడా పెట్టుకుందాం

హెచ్ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయి.

హెచ్ఎంఎస్, జాగృతి కొత్త కాంబినేషన్... అదే విన్నింగ్ కాంబినేషన్ కాబోతుంది

# తెలంగాణ హైకోర్టు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది.

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

పోలీసులు ఇకపైన కొరడా జరిపించడానికి ఎటువంటి ఆస్కారం లేదని చెప్పి కింద మార్గదర్శకాలను జారీ చేసింది.

పోలీస్ అధికారులు పాటించవలసిన మార్గదర్శకాలు..

సోషల్ మీడియా పోస్టులు, రాజకీయ ప్రసంగాలు, లేదా వ్యక్తిగత పరువు నష్టం వంటి అంశాలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయుటకు సంబంధించి క్రింది మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించవలెను:

1. లోకస్ స్టాండీ పరిశీలన

పరువు నష్టం వంటి ఫిర్యాదుల విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందు, ఫిర్యాదు చేసిన వ్యక్తి "అగ్రీవ్డ్ పర్సన్" (నేరుగా నష్టం పొందిన వ్యక్తి) అవుతాడో లేదో పోలీసులు నిర్ధారించాలి. సంబంధం లేని మూడో వ్యక్తుల ఫిర్యాదులు నిలబెట్టుకోలేవు. కానీ, కాగ్నిజబుల్ నేరం (గుర్తింపు పొందిన నేరం) అయితే మాత్రం మినహాయింపు ఉంటుంది.

2. ప్రాథమిక విచారణ

ఫిర్యాదు కాగ్నిజబుల్ నేరాన్ని సూచిస్తే, వెంటనే. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకుండా ముందుగా ఒక ప్రాథమిక విచారణ చేసి, ఆ నేరానికి సంబంధించిన చట్టపరమైన అవసరమైన అంశాలు ఉన్నాయో లేదో నిర్ధారించాలి.

3. ప్రసంగం/మీడియా పోస్టులపై కఠిన ప్రమాణం

శత్రుత్వాన్ని ప్రోత్సహించడం, ఉద్దేశపూర్వక అవమానం, ప్రజా శాంతిభంగం, లేదా తిరుగుబాటు ఆరోపణలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలంటే, హింసకు ప్రేరేపించే లేదా ద్వేషం, శాంతిభంగాన్ని కలిగించే పదార్థం ఉన్నదనే ప్రాథమిక ఆధారాలు తప్పనిసరిగా ఉండాలి. (Kedar Nath Singh v. State of Bihar, 1962 eT]jáTT Shreya Singhal v. Union of India, 2015 తీర్పులను అనుసరించాలి).

4. రాజకీయ ప్రసంగ రక్షణ కఠినమైనా, విమర్శాత్మకమైనా, లేదా అవమానకరమైనా రాజకీయ ప్రసంగం మాత్రమే ఉంటే ఎఫ్ ఐ ఆర్. నమోదు చేయరాదు. హింసకు ప్రేరేపిస్తే లేదా ప్రజా శాంతికి తక్షణ ముప్పు కలిగిస్తే తప్ప క్రిమినల్ చట్టం వర్తించదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) క్రింద ఉన్న స్వేచ్ఛా భావ ప్రకటన హక్కు కాపాడబడాలి.

5. పరువు నష్టం నాన్-కాగ్నిజబుల్ నేరం

(పరువు నష్టం) నేరం నాన్-కాగ్నిజబుల్ కిందకి వస్తుంది. కాబట్టి పోలీసులు నేరుగా ఎఫ్ ఐ ఆర్ .నమోదు చేయరాదు.



IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA,
HYDERABAD

* * *

CRIMINAL PETITION Nos. 4905, 4903 & 8416 OF 2025

CRIMINAL PETITION No. 4905 OF 2025

Between:

Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused

VERSUS

1. The State of Telangana, represented by its Public Prosecutor, High Court for the State of Telangana.
2. G.Satish

Respondents

CRIMINAL PETITION No. 4903 OF 2025

Between:

Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused

VERSUS

1. The State of Telangana, represented by its Public Prosecutor, High Court for the State of Telangana.
2. MA Wasim Akram

Respondents

CRIMINAL PETITION No. 8416 OF 2025

Between:

Nalla Balu @ Durgam Shashidhar Goud
Petitioner/Accused

VERSUS

ఫిర్యాదుదారు సంబంధిత మేజిస్ట్రేట్ వద్ద ఫిర్యాదు చేయాలి. మేజిస్ట్రేట్ సెక్షన్ 174(2), బి ఎన్ ఎస్ ఎస్. ప్రకారం ఆదేశం ఇచ్చిన తర్వాతే పోలీసులు చర్యలు చేపట్టాలి.

6. అరెస్ట్ మార్గదర్శకాలు

అన్ని కేసుల్లోనూ పోలీసులు Arnesh Kumar v. State of Bihar (2014) తీర్పులో పేర్కొన్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి. యాంత్రికంగా అరెస్టులు చేయరాదు. క్రిమినల్ ప్రక్రియలో సామాన్య ప్రమాణం (proportionality) పాటించాలి.

7. సున్నితమైన కేసుల్లో లీగల్ అభిప్రాయం

రాజకీయ ప్రసంగం/సోషల్ మీడియా పోస్టుల వంటి సున్నితమైన కేసుల్లో ఎఫ్ ఐ ఆర్. నమోదు చేయకముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయం తప్పనిసరిగా తీసుకోవాలి.

8. అసత్య/ప్రేరేపిత ఫిర్యాదులు ఫిర్యాదు అసత్యమైనది, దురుద్దేశపూర్వకమైనది, లేదా రాజకీయ ప్రేరేపితమైనది అని తేలితే, పోలీసులు బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 176(1) ప్రకారం "తగిన ఆధారాలు లేవు" అని పేర్కొని మూసివేయాలి.

# అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య కి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య కి వినతిపత్రం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...

నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.



# బెలుగుప్ప గ్రామాల మధ్య బస్సు బోల్తా పలువురికి చిన్నపాటి గాయాలు




నక్కలపల్లి మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

నక్కలపల్లి, బెలుగుప్ప గ్రామాల మధ్య బస్సు బోల్తా పలువురికి చిన్నపాటి గాయాలు. తీవ్రంగా గాయపడ్డ కండక్టర్ రమేష్. స్టీరింగ్ సరిగా లేకపోవడంతో బస్సు కంట్రోల్ కాలేదని తెలిపిన డ్రైవర్ కమ్మరి అంజి. అంతేకాకుండా వర్షం రావడంతో నల్లరేగడి నేలల్లో బస్సు కంట్రోల్ కాలేదని బస్సు లోనీ ప్రయాణికులు తెలిపారు.

# భీమ్ పార్క్ సిసి రోడ్లు స్మశాన వాటిక మూడు కోట్ల 20 లక్షలు తో చేపట్ట నిన్న పనులకు

## శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల తో చేపట్టనున్న థీమ్ పార్క్ అభివృద్ధి పనులకు, ఒక కోటి 7 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, రామచంద్రపురం స్మశాన వాటికలో ఒక కోటి 98 లక్షల రూపాయలతో చేపట్టనన్న వివిధ అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీగూడెం మహిపాల్ రెడ్డి హాజరైన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ఇప్పటినుంచి ఆలోచన




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

సీఎంగా భావితరాల బంగారు భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సిన అవసరం ఉంది. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం... అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ... అంతకంటే సమాజం ముఖ్యం.

# ఇవ్వాళ రేపట్లో సిర్పూర్ నియోజకవర్గానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు





సిర్పూర్ నియోజకవర్గ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 12

మంచిర్యాల ఈ రోజు మంచిర్యాల రైల్వే స్టేషన్ కు క్రిబ్ కో యూరియా రైలు వచ్చిన సందర్భంగా రైలు నుంచి ఆన్లోడ్ అవుతున్న యూరియా సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా అగ్రికల్చర్ కమిషనర్ డా.గోపి.ఐఏఎస్ తో మాట్లాడి సిర్పూర్ నియోజకవర్గానికి అదనపు యూరియా కేటాయింపులు చేయించడం జరిగిందని అన్నారు. రైతులెవరూ అధైర్య పడవద్దని తెలిపారు. మంచిర్యాలకు వచ్చిన రైలు ద్వారా 300 మెట్రిక్ టన్నులు, రేపు ఆదిలాబాద్ కు వచ్చే రైలు ద్వారా 700 మెట్రిక్ టన్నులు సిర్పూర్ నియోజకవర్గానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. రేపటి నుండి వివిధ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో రైతులకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. టోకెన్లు పొందిన రైతులకు మొదట యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గుళికల యూరియాతో పాటు నానో యూరియాను కూడా రైతులు ఉపయోగించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు చప్పిడి సంజీవ్, ఎల్కరి బావాజీ,పర్శ బండు, రవితేజ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు అధ్వానం.. చెత్త పారిశుద్ధ్యం

ఏలూరు : ఎక్కడ చూసినా రోడ్లు గోతులు పడి అధ్వానంగా తయారయ్యాయని, గ్రామాల్లో పారిశుధ్యం చెత్తగా ఉందని జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాల్లో జెడ్పిటిసిలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ అధ్యక్షతన జెడ్పి ఏడు స్థాయి సంఘాల సమావేశాలు శుక్రవారం జరిగాయి. సమావేశాల్లో జెడ్పి సిఇఒ ఎం.శ్రీహరి, జెడిపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించారు. సమావేశాలకు ఒక్క ఎంఎల్ఎ సైతం హాజరుకాకపోవడం గమనార్హం. స్థాయి సంఘాల సమావేశాల్లో జెడ్పిటిసి సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. ఏలూరు శివారు వంగాయగూడెం రోడ్డు అధ్వానంగా తయారైందని, పనులు ఎందుకు జరగడం లేదని నిలదీశారు. జంగారెడ్డిగూడెం-ఏలూరు రోడ్డుపైనా సభ్యులు ప్రశ్నించారు. జిల్లాలో రోడ్లు గోతులు పడి అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారిందని, అధికారులు పట్టించుకోవడం లేదని పంచాయతీ అధికారిపై మండిపడ్డారు.